## అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి


కోస్గిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

- ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి, నవంబర్ 20 : అన్నివర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కోస్గి పట్టణంలోని 6,7,13వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బీసీ కాలనీ నుంచి ప్రభుత్వ దవాఖాన వరకు ర్యాలీ నిర్వహించి వ్యాపారులను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ డైరక్టర్ ప్రతాప్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శ్యాసం రామకృష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రాజేశ్, మాజీ డిప్యూటి మేయర్ బాబా ఫసియోద్దీన్, మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీను, బాలేశ్, జనార్ధన్ రెడ్డి, బందెప్ప నాయకులు వరప్రసాద్, వెంకట్‌నర్సింలు, వెంకటయ్య, రాము, సాయిలు , విజయ, హన్మంతు, ఎర్ర కిష్టప్ప తదితరలు పాల్గొన్నారు.

### ఇంటింటి ప్రచారం

మద్దూర్ (కొత్తపల్లి)నవంబర్20:నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి పట్టం కట్టాలని మద్దూర్ మండల కేంద్రంలో నాయకులు కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సురేందర్, విఠల్, జిలాని, రాము, రాజు, లాలు, మల్లేశ్, పావన్, బాలు, క్రాంతి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాతకు పట్టం కట్టాలి

- ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి
- పేట పట్టణంలో ఇంటింటి ప్రచారం


నారాయణపేట పట్టణంలో ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి

నారాయణపేట, నవంబర్ 20: గత 9 ఏండ్ల పాలనలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి పట్టం కట్టాలని ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 8వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధిని చూసి అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ వైపే చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా విద్య, వైద్యం పేద ప్రజలకు అం దుబాటులోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే కేసీఆర్ బీమా పేరిట రూ. 5లక్షల జీవిత బీమా అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి ఎస్.ఆర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కౌన్సిలర్లు రాజేశ్వరీ, శిరీష, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సీనియర్ నాయకులు చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, నవంబర్ 20: నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్, ఆర్టీసీ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేట నియోజకవర్గంలో 75 మందికి గాను 68 మంది పోలీసులు, 19 మందికి గాను 11 మంది ఆర్టీసీ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకున్నట్లు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్‌ను వెబ్ కాస్టింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, ఆర్డీవో రాంచందర్, డీఎస్పీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

## ప్రగతిని చూసి చేరికలు

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి


బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే ఎస్.రాజేందరరెడ్డి

నారాయణపేట రూరల్, నవంబర్ 20: సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ లోకి వలసలొస్తున్నారని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అ న్నారు. పేట మండలంలోని కోటకొండ గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీకి చెందిన 30 మంది కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. కొత్త పాత తేడా లేకుండా బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేపూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

### Form C-1

**(For Candidate publishing in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate :**S. Rajender Reddy S/o Late S. Rajeshwar Reddy, R/o H.No.2-47, Sheri Venkatapur Village, Koilkonda Mandal, Mahabubnagar District.**

Name of political party : **BHARAT RASTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **LEGISLATIVE ASSEMBLY**

Name of Constituency : **73 - NARAYANPET**

I **S. Rajender Reddy** (name of candidate), a candidate for the above mentioned, declare for public information the following details about my criminal antecedents:

| SI No. | Pending criminal cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence (s) & punishment imposed |
| 1) | Additional Senior Civil Judge & JMFC court, Raichur. It is Transferred to Hon'ble (CCH 82) LXXXI Addl. City Civil & Session Judge Bangalore, Karnataka | C.C. No. 1664/ 2023 Pending | Section 276C(1) and Section 277 of income Tax Act 1961 | No Case is Convicted | Not Applicable |
| 2) | Addl . Judicial First Class Magistrate Narayanpet District | FIR No. 318/23 at Narayanpet Police Station, Narayan pet Pending | Sections 171-E, 171/F 171/H of IPC and Section 123 of the Representation of the people Act 1951 | No Case is Convicted | Not Applicable |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Note:- (i)** Details should be given separately for each case in separate rows.

(ii) The matter in newspapers should be in font size of at least 12.

*Sd/-* **S. RAJENDER REDDY** M.L.A. (73- NARAYANPET CONSTITUENCY)